# కల్వరి ప్రేమధార

(ఆధ్యాత్మిక ద్విమాస పత్రిక)

మీరు బాగుగా పరుగెత్తుచుంటిరి ;
సత్యమునకు విధేయులు కాకుండ మిమ్మును ఎవడు అడ్డగించెను?

గలతీ 5:7





మార్చి-ఏప్రిల్ 2024

విడి ప్రతి వెల రూ:20/-



ఎడిటర్:
Dr. N. జయపాల్




Praise

# March-April Ministry

Pray

*Revive Us Again, O God! I Know You Will! Give Us A Fresh Start!* Psalms 85:6

## Chennai
March 29, 31



## Delhi
March 10, 11



## Mumbai
April 11, 12



## Kolkata
April 17, 18



# కల్వరి ప్రేమధార

ఎడిటర్ : యస్ .జయపాల్
ఈ పత్రిక ఉచితం కాదు
మార్చి -ఏప్రిల్ 2024
కల్వరి -40
కనీస వార్షిక విరాళము రూ . 200/- ధార -2

## ముఖాముఖి

ప్రభువునందు ప్రియులైన, కల్వరి ప్రేమధార పాఠకులకు, కల్వరి దర్శనం టివి ప్రోగ్రామ్ ప్రేక్షకులకు కల్వరి ప్రతిధ్వని మరియు యూట్యూబ్, ఫేస్ బుక్ వీక్షకులకు శుభమని చెప్పి వ్రాయుట! బాగున్నారా! మీరు ఈ పరిచర్యల ద్వారా మేలు పొందుచున్నారా? మీ అందరి కొరకు ప్రార్థనలో గుర్తుపెట్టుకొనుచున్నాము.

ప్రస్తుతం అనేకులు సోషల్ మీడియాపై మొగ్గుచూపుచు, సాహిత్యమును అలక్ష్యము చేసి, పుస్తకములు చదవడం పూర్తిగా మానేసినట్లు కనబడుచున్నది. అయితే మీలో కొందరు ఎంతో ఆసక్తితో ఈ 'కల్వరి ప్రేమధార' పత్రిక కొరకు ఎదురుచూచుచున్నారు. అందువలన ఈ పత్రికను అనేకులకు ఉచితముగానే పంపబడుచున్నది. పత్రిక ప్రింటు చేసి, పోస్ట్ చేయుట భారమైనందున నిలిపి వేయవలెననుకొంటిమి!

అయితే ప్రభువు ఇచ్చిన ప్రేరేపణను బట్టి మరింత ఆకర్షణీయముగా మంచి మంచి వర్తమానాలతో నింపి ప్రింట్ చేయుటకు నిర్ణయించుకొంటిమి!

దేవుని వాక్యమును వినలేనివారు చదువుదురని ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి ఈ పత్రిక పరిచర్యను కొనసాగించుచున్నాము.

ప్రింటింగ్ మరియు పేపర్ ఖర్చులు పెరిగినందున ఇకమీదట పత్రిక వార్షిక చందా రూ. 250/- లుగా పెంచవలసి వస్తున్నది, దయచేసి సహకరించండి!

ప్రభువు రాకడ గుర్తులు అన్నీ నెరవేరుచున్నవి యుద్ధములు, భూకంపములు, పకృతి వైపరీత్యములు, కరువులు వంటి ప్రతి సూచనలు నెరవేరుచున్నవి గనుక మనము మెలకువగా ఉండి ప్రార్థించాలి. మన చుట్టు నున్నవారిని, మన యింటివారిని ప్రభువు రాకడ కొరకు సిద్ధపరచడం ఎంతో అవసరం!

దేవుని వాక్యము, ప్రార్థనల ద్వారా మాత్రమే అది సాధ్యం గనుక ఆయన సందేశములను సాధ్యమైనంతగా అన్ని మాధ్యముల ద్వారా అందించుటకు ప్రయాసపడుచున్నాము.

ప్రార్థించండి, మీ సహకారాన్ని అందించండి!

Vol-XXVII ISS-I
Mar-Apr 2024 R.N.I. No.69868/98

## ఈ సంచికలో....

★ ఎవడు మిమ్మును అడ్డగించెను?
★ పరలోకము ఉన్నదా ?
★ అలెన్ గార్డెనర్
★ ఇలాంటి డబ్బును దేవునికి ఇవ్వకూడదు
★ ఎడతెగని ప్రార్థన
★ యోనా గ్రంథం
★ బైబిల్ లో చెప్పబడిన పోలికలు
★ నీ ధ్యానమేమిటి
★ దేవుడేర్పరుచుకొన్న సంసోను
★ కుటుంబ సహకారి
★ ప్రభువా మాకు నేర్పుము
★ చింతను జయించుట ఎట్లు
★ అత్యధిక విజయం
★ అర్థాలు తెలుసుకొందాం
★ ఇంకా ... మరెన్నో

Our Only Address:
JAYAPAUL FOUNDATIONS
29, NEW COLONY ROAD,
VELACHERY,
CHENNAI-600 042.

Phone : 044-2243 4787
Cell : (0) 98847 07779,
(0) 89 39 39 39 39
E-mail : Enquiry@jayapaul.com
Website : www.jayapaul.org




క్రైస్తవ జీవితము ఒక పరుగు. మనము రక్షించబడిన తరువాత గురియొద్దకు పరుగెత్తాలి! పరలోక రాజ్యం చేరు వరకు ఓపికతో పరుగెత్తాలి! మనము భక్తి జీవితంలో ముందుకు సాగుతున్నప్పుడు మనలను ఆపాలని, వెనుకకు లాగాలని, సాతాను ముమ్మరంగా ప్రయత్నిస్తాడు! అయితే మనం అలయక పరుగెత్తాలి,సొమ్మసిల్లక సాగిపోవాలి! యెహోవా కొరకు ఎదురుచూచువారు నూతన బలము పొందుదురు. వారు పక్షిరాజు వలె రెక్కలు చాపి పైకి ఎగురుదురు, అలయక పరుగెత్తుదురు సొమ్మసిల్లక నడిచిపోవుదురు (యెషయా 40:31) అని వాక్యము చెబుతున్నది కదా! జయించువానిని నాతో కూడ నా సింహాసనమునందు కూర్చుండ నిచ్చెదను. (ప్రకటన 3:21) అని ప్రభువు చెప్పాడు. గనుక మనము గురి యొద్దకు పరుగెత్తాలి! పందెమందు పరుగెత్తువాడు ప్రతి విషయమందు మితముగా ఉండవలెను. గురి యొద్దకు పరుగెత్తవలెను అని (Iకొరింథీ 9:25,26 ) వచనాలలో చూడగలము! అంతేకాదు, దేని నిమిత్తము క్రీస్తు యేసుచేత పట్టబడితిమో, దాని కొరకు పరుగెత్తాలని; వెనుక ఉన్నవి మరచి, ముందున్నవాటి కొరకు పరుగెత్తాలని: దేవుడిచ్చు. బహుమానము పొందవలెనని, గురి యొద్దకు పరుగెత్తాలని బైబిలు చెబుతున్నది. (ఫిలిప్పీ3:12-14) అయితే నేడనేకులు ఆధ్యాత్మిక జీవితములో అణిగిపోవటం, చతికిలబడి పోవటం, వెనుదిరగటం చూస్తున్నాము. నీ ప్రాణమును దక్కించుకొనునట్లు పారిపొమ్ము, నీ వెనుక చూడకుము, ఈ మైదానములో ఎక్కడను నిలువక నీవు నశించిపోకుండ ఆ పర్వతమునకు పారిపొమ్మని లోతు కుటుంబము హెచ్చరించబడినను, లోతు భార్య వెనుదిరిగి చూచి ఉప్పు స్థంభముగా మారినది, కుటుంబమును కూలగొట్టుకొన్నది (ఆది 19:17-27).

పౌలుతో పాటు పరిచర్య చేస్తానని ముందకు వచ్చిన దేమా, ఇహ లోకమును ప్రేమించి పౌలును విడిచెను (II తిమోతి 4:10) లోకమును ప్రేమించువాడు.యేసును వెంబడించలేడు.

మీరు బాగుగా పరుగెత్తుచుంటిరి గదా,! మిమ్ములను అడ్డగించినవాడెవడు? ఈ నూతన సంవత్సరంలో మీ పరుగు ఎలా ఉంది? నిందలు కలిగాయనో, కష్టాలు వచ్చాయనో, ఆటంకములు, అభ్యంతరములు వస్తున్నాయనో ఆగిపోయారా? లేక వాటిని అధిరోహించి, ముందుకు పరుగెత్తుచున్నారా? పరీక్షించుకొని యేసువైపు చూచుచు నీ ముందున్న పందెములో ఓపికతో పరుగెత్తు. కొందరు పరుగెడుతూనే ఉన్నప్పటికి; గురి వదిలిపెట్టి, పక్కదారి పట్టడం చూస్తున్నాము! నేను ప్రార్ధన చేస్తున్నాను, ఆలయానికి వెళుతున్నాను, కానుక లిస్తున్నాను, నేను భక్తిగానే ఉన్నాననుకొంటూనే ఆచార భక్తిలో

You can Get a Free Copy Of Calvary Premadhara
By Monthly Magazine Call Us Now --
+91 8939393939

For More Details
Call Us

+91 8939393939